నమస్తే తెలంగాణ
# నల్లగొండ
3 | నల్లగొండ, శనివారం 16 మార్చి 2024 | NALGONDA

రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి, చిత్రంలో జడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం తదితరులు

## త్వరలో బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును పూర్తి చేస్తాం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నల్లగొండ/నీలగిరి/నార్కట్‌పల్లి, మార్చి 15 : ప్రభుత్వం ద్వారా రూ. 250 కోట్లు మంజూరయ్యాయని, వచ్చే వర్షాకాలం నాటికి బ్రాహ్మ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తి చేస్తామని రోడ్లు, భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ నుంచి బ్రాహ్మణ వెల్లెంల, బ్రాహ్మణ వెల్లెంల నుంచి చిట్యాల వరకు రూ. 67 కోట్లతో చేపట్టనున్న నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులకు శుక్రవారం ఆయన బ్రాహ్మణ వెల్లెంలలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి అయిన తర్వాత మొదటి సారిగా పుట్టిన ఊరు బ్రాహ్మణ వెల్లెంలకు రావడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో సొంత నిధులతో 3 ఎకరాల భూమిని కొనుగోలు చేశామని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని తెలిపారు. బ్రాహ్మణ వెల్లెంల గ్రామాన్ని సోలార్ మోడల్‌గా తీర్చిదిద్దుతానన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాల్వ పనులు పునరుద్ధరించాలని, నార్కట్‌పల్లి డిపోను పునఃప్రారంభించాలన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని మాన్యంచెల్కలో రూ.1.43 కోట్లతో నూతనంగా నిర్మించనున్న పట్టణ ఆరోగ్య కేంద్రానికి, ఎస్ఎల్‌బీసీలో రూ.11.20 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ కార్యాలయ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. సాయంత్రం కలెక్టరేట్‌లో చెత్తను వేరు చేసే పద్ధతులు, చెత్త ద్వారా ఆదాయాన్ని సంపాదించే పద్ధతులపై సమావేశం జరుగగా మంత్రి హాజరై మాట్లాడారు. చెత్తను వేరు చేయటంతో చాలా లాభాలు ఉన్నాయని, మున్సిపల్ కార్మికులకు వేతనంతోపాటు, అదనపు ఆదాయం సమకూర్చుకునే అవకాశం ఉందని అన్నారు. కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ చెత్తను సేకరించడం, రీసైకిలింగ్ చేయడంలో మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నగరం దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉందని, అక్కడ చెత్తను సేకరించడానికి ప్రతి ఇంట్లో నాలుగు చెత్త డబ్బాలు ఉంచుతారని, ఎక్కడికక్కడ గ్రేడింగ్ చేసి రీసైక్లింగ్ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆర్డీఓ రవి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఐటీసీ ప్రతినిధి ఉమాకాంత్, ఆర్అండ్‌బీ ఎస్ఈ రాజేశ్, డీఈ సుధాకర్ రెడ్డి, ఎంపీడీఓ ఉమేశ్, తాసీల్దార్ వెంకటరమణ, బత్తుల ఊషయ్య, దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, భరత్ పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డికి నిరసన సెగ

నల్లగొండ, మార్చి 15 : నల్లగొండలో ముస్లింల నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి నిరసన సెగ తగిలింది. శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లోని సమావేశంలో పాల్గొని వెళ్తుండగా ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రజియొద్దీన్‌తో పాటు ఆ పార్టీ కార్యకర్తలు కోమటిరెడ్డిని కాన్వాయికి అడ్డు తగిలారు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)కు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు రజియొద్దీన్‌తో పాటు పలువురు ముస్లింలను అదుపులోకి తీసుకున్నారు.

## నకిరేకల్ 100 పడకల ఆస్పత్రికి 'గాంధీ హాస్పిటల్' గా నామకరణం : ఎమ్మెల్యే వేముల

వేముల వీరేశాన్ని సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

నకిరేకల్, మార్చి 15 : నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్మితమవుతున్న 100 పడకల ఆస్పత్రికి గాంధీ హాస్పిటల్‌గా నామకరణం చేస్తామని, హాస్పిటల్ ముందు భాగంలో అద్భుతమైన గాంధీ విగ్రహం ఏర్పాటు చేసి ఆర్యవైశ్యుల కీర్తిని పెంచుతామని ఎమ్మెల్యే వేముల వీరేశం హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ ఆ సంఘ భవనంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎమ్మెల్యే వీరేశాన్ని సన్మానించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్ సెంటర్‌లో అన్నదానం చేశారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మండల, పట్టణాధ్యక్షులు బ్రహ్మదేవర రామ్మోహన్, వీర్ల పాటి నర్సింహారావు, యువజన విభాగం అధ్యక్షులు బెల్లె శ్రీను, మహిళా విభాగం అధ్యక్షురాలు సోమ కృష్ణవేణి, జిల్లా నాయకులు సోమ యాదగిరి, నాయకులు బ్రహ్మదేవర రమేశ్, రఘునాథ్ పాల్గొన్నారు.

## గుప్త నిధుల కోసం తవ్వకాలు

చందంపేట, మార్చి 15 : మండలంలోని బుడ్డోనితండా గ్రామానికి చెందిన నలుగురు గుప్త నిధుల కోసం నల్లమల అటవీ ప్రాంతంలో తవ్వకాలు చేపడుతున్నారన్న సమాచారం మేరకు నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. శుక్రవారం తవ్వకాలు జరిపిన ప్రాంతాన్ని పోలీసులు పరిశీలించారు.

## మిర్యాలగూడ ఆర్డీఓగా శ్రీనివాస్‌రావు బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ, మార్చి 15 : మిర్యాలగూడ ఆర్డీఓగా జి.శ్రీనివాస్‌రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఆర్డీఓ బి.చెన్నయ్య జగిత్యాల భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జగిత్యాలలో పనిచేస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్‌రావు మిర్యాలగూడకు బదిలీపై వచ్చారు. ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రకటన**

నా క్లయింట్ అయిన బొడ్డు కాళమ్మ, భర్త యాదయ్య, వయసు:54 సం., వృత్తి: గృహిణి, నివాసం: H.No.11-58/A, చర్లపల్లి గ్రామం & మండలం, నల్లగొండ జిల్లా గారు ఇచ్చు ప్రకటన ఏమనగా నేను కొనుగోలు చేసినటువంటి ఖాళీ ప్లాట్ యొక్క ఒరిజినల్ దస్తావేజు నం.5708/2014, దాని యొక్క లింకు దస్తావేజులు నెం.12348/2011, Dated:12-09-2011, SRO-Nalgonda ద్వారా సంక్రమించినవి. ఇట్టి లింకుదస్తావేజు చెర్లపల్లి నుండి నల్లగొండకు ఆటోలో వెలుచుండగా పోయినది ఇట్టి విషయమై నల్లగొండ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు నమోదు చేసినారు సదరు ఆస్తి యొక్క వివ రములు ఖాళీ ప్లాట్ నం.13, సర్వే నం.508, విస్తీర్ణం 195.00 చదరపు గజములు=163.04 చదరపు మీటర్లు కొత్తగా డెవెలప్ ఏరియా, చర్లపల్లి గ్రామం & మండలం, నల్లగొండ జిల్లా సదరు ఆస్తి యొక్క హద్దులు ఉత్తరం: ఇతరుల భూమి, దక్షిణం: ప్లాట్ నం.14, తూర్పు: ప్లాట్ నం.12, పడమర: 24.00 వైడ్ రోడ్డు, ఎవ్వరికైనను పై దస్తావేజులు దొరికినచో నా క్లైంటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములున్నచో తగిన ఆధారములతో (7) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

సం/- నాంపల్లి చంద్రశేఖర్
న్యాయవాది & నోటరీ
ఇంటి నం.6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ-508001, తెలంగాణ,
నల్లగొండ సెల్: 9440422393
తేదీ:14-03-2024

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**కావలెను**

TS RTC కోదాడ మరియు మిర్యాలగూడ డిపోలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఎలక్ట్రీషియన్ మరియు వెల్డర్ కావలెను. అర్హత టెన్త్ క్లాస్ మరియు ఐటిఐ, జీతం+EPF and ESI కలదు. Cell: 7730805327.

NLG-
**FLAT FOR SALE**
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీకలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న జేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**CHANGE OF NAME**
★I, SYED ASIA SIDDAIQUA (Old Name), R/o. H.No. 4-2-68, Panjasha, Masjid e Gadi, Nalgonda Town Dist., TS. Changed My Name as SAYYIDA AYESHA SIDDIQUA (New Name), W/o. Syed Amjad Hussain. NT-328407

★I, Md YUSUF ALI (Old Name), R/o. H.No. 5-12-74/A, Rahmath Nagar, Nalgonda Town Dist., TS. Changed My Name as MOHAMMED YOUSUF ALI (New Name), S/o. Mohammed Yakub Ali. NT-328407

★I, SUMAYYA AFREEN, R/o. H.No. 5-9-153, Manyamchalka, Nalgonda Town Dist., TS. Changed My Minor Daughter Name from SANOWBER to SANOWBER FATIMA (New Name), D/o. Mohammed Ilyas Ali. NT-328407

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | మర్రిపాలెం: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుకట్ల: 9182777636

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై భగ్గుమన్న బీఆర్ఎస్

**ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రాస్తారోకోలు**

- ఎక్కడికక్కడ ఆందోళనలు
- ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం
- నేడు నల్లజెండాలతో శాంతియుత నిరసనలు
- అక్రమ అరెస్టు అంటూ మండిపాటు

సూర్యాపేటలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట, మార్చి 15 (నమస్తే తెలంగాణ) : ఎమ్మెల్సీ కవితను రాత్రికి రాత్రి అక్రమంగా అరెస్టు చేశారని, కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు కుమ్మక్కై రాజకీయ లబ్ధి కోసమే ఈ కుట్రకు పాల్పడ్డాయని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. పార్టీ నుంచి పిలుపు ఇవ్వకపోయినా అరెస్టు విషయం తెలుసుకున్న వెంటనే సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారు. బీజేపీ, ప్రధాని మోడీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. కవిత అరెస్టును మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. సూర్యాపేటలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జనగాం క్రాస్ రోడ్డు వద్ద జాతీయరహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో చేశారు. అర్వపల్లి మండలకేంద్రంతో పాటు జిల్లావ్యాప్తంగా పలు చోట్ల బీఆర్ఎస్ నాయకులు ధర్నాకు దిగారు. నల్లగొండ జిల్లా దేవరకొండలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ధర్నా చేట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి జిల్లా కేంద్రం, అడ్డగూడూరు, మోత్కూరులో పెద్దఎత్తున నిరసనలు తెలిపారు. భువనగిరిలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఖండిస్తూ నేడు గ్రామాలు మొదలుకొని అన్ని స్థాయిల్లో పార్టీ కేడర్ నల్లజెండాలతో శాంతియుత ధర్నాలు, నిరసనలు చేపట్టాలని బీఆర్ఎస్ అధిష్టానం పిలుపునివ్వగా.. ఆ మేరకు శ్రేణులు సిద్ధమవుతున్నారు.

## కవిత అరెస్ట్ ముమ్మాటికీ రాజకీయ కుట్రే

- రాజ్యాంగ సంస్థలన్నింటినీ బీజేపీ తన జేబు సంస్థలుగా మార్చింది
- రాజకీయ ప్రత్యర్థులను దెబ్బ తీసేందుకు మోదీ సర్కారు కుట్రలు
- బీజేపీకి ఎదురు నిలబడింది దేశంలో కేసీఆర్ ఒక్కరే
- కవిత నిర్దోషిగా బయటకు వస్తారు
- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, మార్చి 15 (నమస్తే తెలంగాణ) : ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ ముమ్మాటికీ రాజకీయ కుట్ర అని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం రాత్రి మీడియాతో మాట్లాడుతూ, కవిత అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగ సంస్థలన్నింటినీ బీజేపీ తన జేబు సంస్థలుగా మార్చిందని మండిపడ్డారు. కవితను అరెస్ట్ చేయబోమని ఈడీ గతంలో సుప్రీంకోర్టుకు చెప్పిందన్నారు. ఇప్పటికే పలు మార్లు పిలిచినా కవిత విచారణకు హాజరై కావాల్సిన సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. రాజకీయ ప్రత్యర్థులను దెబ్బ తీసేందుకు మోదీ సర్కార్ కుట్రలు చేస్తున్నదన్నారు. వారు ఢిల్లీ నుంచి వచ్చేటప్పుడే ఫ్లైట్ టికెట్లు కూడా బుక్ చేసుకున్నారని ఆరోపించారు. బీజేపీలో చేరితే కేసులు రద్దు చేస్తున్నారని లేకపోతే వేధిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ ప్రత్యర్థుల్ని లొంగదీసుకునేందుకు బీజేపీ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నదన్నారు. అనేక రాజకీయ పార్టీల నాయకులను ఇలాగే లొంగతీసుకుని తమ పార్టీలో జాయిన్ చేసుకున్నారని దుయ్యబట్టారు. బీజేపీకి ఎదురు నిలబడింది దేశంలో కేసీఆర్ ఒక్కరే అన్నారు. కవిత నిర్దోషిగా బయటకు వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## కవిత అరెస్టు అప్రజాస్వామికం

- బీఆర్ఎస్ మహిళా విభాగం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మాలె శరణ్యారెడ్డి

నీలగిరి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మోదీ ఏజెంట్ సంస్థలు అరెస్టు చేయడం అప్రస్వామికమని ప్రతి ఒక్కరూ దీన్ని ఖండించాలని బీఆర్ఎస్ మహిళా విభాగం ఉమ్మడి జిల్లా కన్వీనర్, ఐసీడీఎస్ మాజీ ఆర్ఓ మాలె శరణ్యారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా పనిచేసిన కల్వకుంట్ల కవితను అక్రమ కేసులో ఇరికించి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ లబ్ధిపొందాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మద్యం కేసులో ఎన్నో సార్లు విచారణకు పిలిచి మెకు సంబంధం లేదని చెప్పినా, ఎన్నికల నేపథ్యంలో అరెస్ట్ చేయడం సరి కాదని, మోదీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.

### కేంద్రం కుట్ర పూరిత చర్య : ఐతగోని, నిమ్మల

శాలిగౌరారం /మాడ్గులపల్లి : ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అప్రజాస్వామికం అని శాలిగౌరారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం కావాలనే కుట్ర పన్నుతుందని, ఈవిషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. విలేకరుల సమావేశంలో కట్టా వెంకట్ రెడ్డి, మామిడి సర్వయ్య, గుండా శ్రీనివాస్, చిరబోయిన శ్రీనివాస్, పడాల సత్తయ్య, దాసరి వెంకన్న ఉన్నారు.

## అర్వపల్లిలో బీఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకో

అర్వపల్లిలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లి, మార్చి 15 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్‌ను నిరసిస్తూ అర్వపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో జనగామ-సూర్యాపేట జాతీయ రహదారిపై శ్రేణులు శుక్రవారం రాత్రి రాస్తారోకో నిర్వహించారు. ప్రధాని మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలను మిన్నంటించారు. బీజేపీ నీచ రాజకీయలను ప్రజలు గమనిస్తున్నారని, తిరగబడక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్, నాయకులు బైరబోయిన రామలింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి నరేశ్, దుబ్బాక ఎల్లంరాజు, లొడంగి లింగరాజు, సుంకరి వెంకన్న, పులిచర్ల ప్రభు, మాగి పరమేశ్, పొట్టపాక సైదులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీప్తి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు

రామగిరి, మార్చి 15 : రాజీ పడదగిన కేసులను సత్వరం పరిష్కరించునేందుకు చక్కటి వేదిక లోక్ అదాలత్ అని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.నాగరాజు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.దీప్తి అన్నారు. నల్లగొండ జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవాధికార సంస్థలో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో ఈ నెల 16న జిల్లాలోని 14 కోర్టుల ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కక్షిదారుల సౌకర్యార్థం దీన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ అంశాల్లో 13,497 కేసుల పరిష్కారానికి అవకాశం ఉందని, అందులో 3,330 కేసులు పరిష్కరించారని, ఇంకా 10,167 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించిన కేసులకు తిరిగి అప్పీలు చేసుకునే అవకాశం ఉండదని తెలిపారు.

## మహిళల భాగస్వామ్యంతోనే సంపూర్ణ అభివృద్ధి

- ఎంజీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి

మాట్లాడుతున్న అల్వాల రవి

రామగిరి, మార్చి 15 : అన్ని రంగాల్లో మహిళ భాగస్వామ్యంతోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి అన్నారు. ఎంజీయూ ఇంటర్నల్ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ ఓఎస్‌డీ కొప్పుల అంజిరెడ్డితో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. తరతరాలుగా మహిళలు సామాజిక కట్టుబాట్లకు, హింసకు దోపిడీకి బలవుతూ క్రమంగా అభివృద్ధి పథంలో సాగుతున్నప్పటికీ మరింత భాగస్వామ్యం పెరుగాలన్నారు. ఓఎస్‌డీ కొప్పుల అంజిరెడ్డి మాట్లాడుతూ సామాజిక మార్పులో మహిళ విద్య కీలకమన్నారు. గ్రామ్య రిసోర్స్ సెంటర్ సంచాలకులు సుమలత మాట్లాడుతూ దేశంలో మహిళల పట్ల జరుగుతున్న వివక్ష, హింస, దోపిడీని అరికట్టేందుకు అవగాహన, రక్షణ కోసం సఖి సెంటర్లు ఉద్భవించాయని తెలిపారు. ఇంటర్నల్ కమిటీ చైర్‌పర్సన్ బి. సరిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సఖి సెంటర్ ప్రతినిధులు సునీత, దివ్య, నాగమణి, ప్రిన్సిపాల్ మారం వెంకటరమణారెడ్డి, ప్రేమ్ సాగర్, హాస్టల్స్ డైరెక్టర్ దోమల రమేశ్, ప్లేస్‌మెంట్ సెల్ అధికారిణి ప్రశాంతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతన్న అదనపు కలెక్టర్

## వినియోగదారులు మోస పోకుండా చర్యలు తీసుకోవాలి : ఏసీ శ్రీనివాస్

నల్లగొండ, మార్చి 15 :సాంకేతిక విజ్ఞానం పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వినియోగదారులు మోసపోకుండా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ర్వహించిన ప్రపంచ వినియోగదారుల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంవత్సరం కృత్రిమ మేధస్సు-జాగ్రత్తలు సమస్యలు అనే అంశంపై ప్రపంచ వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్నారన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వర్ రావు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వాతి, లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, ఫుడ్ కమిటీ సభ్యులు సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్, జిల్లా వినియోగదారుల సంఘం సభ్యులు గురువయ్య, కన్స్యూమర్ ఆర్గనైజేషన్ కోపరేటివ్ ప్రెసిడెంట్ హిమగిరి పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యానికి గిట్టుబాటు ధర అందించాలి : డీఎస్ఓ

మిల్లర్లతో మాట్లాడుతున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, మార్చి 15 : రైతులు పండించిన నాణ్యమైన ధాన్యానికి మిల్లర్లు గిట్టుబాటు ధర అందించాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిల్లర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశానుసారం మిల్లర్లు ఇష్టానుసారంగా ధాన్యం ధరలు తగ్గించరాదని, ధాన్యంలో తాలు పేరుతో కోతలు విధించరాదన్నారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పి.శ్రీకాంత్, అగ్రికల్చర్ డైరెక్టర్ శ్రవణ్, ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, డీటీ జావిద్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేశ్, మిర్యాలగూడ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వైద్యారోగ్యశాఖలో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నీలగిరి, మార్చి15 : జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ఎన్‌హెచ్ఎం ప్రోగ్రామ్‌లో ఖాళీగా ఉన్న పోస్టులకు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేసేందుకు ఆసక్తి కలిగిన వారు మార్చి 18లోగా దరఖాస్తు చేసుకోవాలని నల్లగొండ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి అన్నిమల్ల కొండల్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. స్టాఫ్‌నర్సు, ఫార్మసిస్టు, ఎంఎల్‌హెచ్‌పీ, మెడికల్ ఆఫీసర్, పీడియాట్రిషియన్, ఫికోలజిస్టు, రెఫ్రిజిరేటర్స్, క్వాలిటీ మేనేజర్, జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పోస్టులకు అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు <https://nalgonda. telangana. gov.in> లోగానీ, కార్యాలయంలోగానీ తెలుసుకోవచ్చని తెలిపారు.

## వరిలో కాండం తొలిచే పురుగు నివారణ చర్యలు తీసుకోవాలి

- డీఏఓ శ్రవణ్ కుమార్

గుర్రంపోడ్, మార్చి 15 : మండలంలోని తేనేపల్లి గ్రామంలో వరి పొలాలను జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి గింజ పాలుపోసుకునే దశ నుంచి గింజ ఏర్పడే దశలో ఉన్నందున కాండ తొలుచు పురుగు ఆశిస్తున్నట్లు గమనించామని తెలిపారు. దీని నివారణకు కార్టిప్ హైపోక్లోరైడ్ 50 ఎస్పీ ఒక గ్రాము లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని లేదా క్లోరోట్రినోప్రోల్ 0.4 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ప్రస్తుత దశలో అగ్గితెగులు నివారణకు ట్రైసైక్లోజోన్ 75ను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. అనంతరం మండలకేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.

## దైనందిన జీవితానికి దిక్సూచి పంచాంగం

- ఉమ్మడి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేందర్‌కుమార్